నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
శనివారం
23 । ఆగస్టు । 2025

# పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి: సీపీఎం

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 22:-** పేద ప్రజలు నివసించే మురికి వాడలలో మౌలిక వసతులు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వకట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రకాష్ నగర్‌లో అత్యధికమంది పేద ప్రజలు నివసిస్తున్నారని నిత్యం కూలి నాలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఆయా ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధి దీపాలు వెలగక అంధకారంలో కాలం వెళ్ల దీస్తున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతల మయమైన రోడ్లను వెంటనే పూడ్చాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాంనాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మ, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.




## వీధిలైట్ల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు వినతి




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 22:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఐదో వార్డులోని మహమ్మాయి కాలనీలో వీధిలైట్లు వెలగడం లేదని వెంటనే నూతన లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజన్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 100 ఇండ్లు ఉన్న ఈ కాలనీలో వీధిలైట్ల వెలగకపోవడంతోఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఐడుగు శ్రీకాంత్, సత్యనారాయణ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 22:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన పట్టణ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సంస్థ సభ్యుడు గడ్డం దానయ్య అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్ గౌడ్ సంస్థ సహాయ నిధి నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కందే యాదయ్య గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు కొయ్యడ నరసింహ గౌడ్, సంస్థ ఉపాధ్యక్షులు తండ వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మక్తల పోచయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు కట్కూరి సత్యనారాయణ గౌడ్, తంతరపల్లి వెంకటేష్ గౌడ్, కొండ యాదయ్య గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, సారా బాలయ్య గౌడ్ ,తంతరపల్లి బసవయ్య గౌడ్, తండ కిషన్ గౌడ్, గడ్డం బాలరాజ్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్ ప్రతినిధి,ఆగస్టు 22 (నవభూమి):** పల్లెలలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మహమ్మదా పురం, సింగారెడ్డి పాలెం, దుబ్బ తండ గ్రామాలలో పర్యటించి నూతన పశువుల కొట్టాల నిర్మాణానికి ఎంపీడీవో ఏ జానయ్య భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. గతంలో నిర్మించిన పశువుల కొట్టాలను ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల జాతర మహిళల ఆదాయాన్ని పెంచి వారి ఆర్థిక అభివృద్ధికి బాటాలు వేస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల పశు వైద్య అధికారి అనంతుల వెంకన్న, ఏపీఓ రవి, ఈసీ మహేష్, సింగిరెడ్డి పాలెం పంచాయతీ కార్యదర్శి అఖిల్, మహమ్మదాపురం పంచాయతీ కార్యదర్శి లావణ్య, రజని ఉపాధి హామీ టి ఏ లు రామ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య , మేటు గోపి లబ్ధిదారులు చిన్నపంగి సలోమి, సుధాకర్, కొండేటి తిరుపతయ్య, చిలువేరు వెంకటేశ్వర్లు, కర్నాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 22:** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డేని పురస్కరించుకొని నిజాంబాద్ లోని జి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నరేష్ బాబు, హుస్సేన్ లు ఆధ్వర్యంలో అన్ని జిల్లాల అధ్యక్షులను సన్మానించగా యాదాద్రి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా హరి రెడ్డి , కోశాధికారి తుని కి దశరథ ఘనంగా సన్మానాలు పొందారు.



# రైతులకు యూరియా, డిఏపీ కొరతపై బీజేపీ ఆగ్రహం



**సిరిసిల్ల ఆగసు 22 నవభూమి బ్యూరో:**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సిరిసిల్ల పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియా, డిఏపీ అందుబాటులో లేక రైతులు కష్టాల్లో పడుతున్నారని విమర్శించారు.గత పది సంవత్సరాల ప్రభుత్వాలు రైతుల అవసరాలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు. రైతులకు ఎంత అవసరమో కేంద్రానికి నివేదిక పంపితే, కేంద్రం అంతే పరిమాణంలో పంపించేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, గత సంవత్సరం వచ్చిన రబి సీజన్ లో 12.47 లక్షల మెట్రిక్ టన్నులు అందాయని 2.67 లక్షల మిగులు యూరియా ఎక్కడికి పోయిందో, అది ఏ బ్లాక్ మార్కెట్‌కి తరలించబడిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.గత సీజన్‌లో కంటే 80%-%90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా అవసరం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయకపోవడమే రైతుల ఇబ్బందులకు కారణమని గోపి ఆరోపించారు.అదే సమయంలో సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ సమావేశంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. ఓటు చోరీ విషయంలో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటు దొంగతనంతో గెలవాలనుకుంటుందని, బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లు గల్లంతు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందో ఎవరైతే ఓట్లు గల్లంతు అని చెప్పిందో ఎలక్షన్ కమిషన్ వాటిని చూయించింది కాంగ్రెస్ పార్టీ, ఓట్ చోరీ అని చెప్తుందో అదే సమయంలో కర్ణాటక మరియు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏ విధంగా వచ్చారు అని తెలియజేప్పాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి బర్కం వెంకటలక్ష్మి మరియు శీలం రాజు మరియు వివిధ మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రం మిరాల్కర్ బాలాజీ కోడె రమేష్ సొల్ల క్రాంతి కుమార్ మోకిలే విజయేందర్ బూరుగుపల్లి పరమేష్ బుర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

### వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి

**సిరిసిల్ల ఆగస్టు 22 నవభూమి బ్యూరో:**భద్రత మరియు శాంతిభద్రతల ప్రయోజనాల కోసం గణేష్ మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం తప్పనిసరి.ఇందు కొరకు గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.గణేష్ మండపాలను ధృడంగా నిర్మించాలి, ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.పూజ సమయం లో స్టేజి పైకి ఎక్కటానికి స్టెప్స్ ఏర్పాటు చేసుకోవాలి.మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ(సెస్) వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు (సీసీ కెమెరాస్) ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి.గణేష్ మండపంలో 24 గంటలు కనీసం ఒక్కరు అయిన వాలంటీర్ అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, ఫైర్ ఎక్సటింగుషేర్ డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి.లిమండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి గౌరవ సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం.ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం.మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే




తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.మండపాల వద్ద ఏదైనా సాంస్కృతిక కార్యక్రమాలు గాని, ఇతర కార్యక్రమలు గాని నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందస్తుగా తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ వారు చూసుకోవడం జరుగుతుంది.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు. గణేష్ శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు.గణేష్ శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం.సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.గణేష్ మండపల వద్ద మరియు శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి.మద్యం సేవించి శోభాయాత్రలో ఎట్టి పరిస్థితిలో పాల్గొనరాదు.గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి.పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.

# సీనియర్ ఫోటోగ్రాఫర్‌లకు ఘనసన్మానం

**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** కమాన్ పూర్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ వడ్లకొండ తిరుపతిని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల భాగంగా పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కమాన్ పూర్ మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు వడ్లకొండ తిరుపతి గౌడ్ వడ్లకొండ తిరుపతి గౌడ్, గోస్కుల కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి లడే రవి, ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ కుమార్, జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, కమాన్పూర్ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు కొండి అనిల్, కోశాధికారి జంగిలి పోషకాలు, ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని గురించి సీనియర్ ఫోటోగ్రాఫర్ వడ్లకొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ సంఘం పట్ల గౌరవం విధేయతలో సీనియర్లను గౌరవిస్తూ సంఘమును




ఏకతాటి మీదికి తీసుకువచ్చి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబము మాదిరిగా కలిసి మెలిసి ఉంటూ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కూడా తన యొక్క కళాత్మకమైన చిత్రాలను చిత్రగించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఎదగాలని కోరుకుంటూ ఎన్నో కుటుంబాలకు కుటుంబ భరోసా వల్ల వెలుగు నింపుతున్న సంఘం యొక్క అభ్యుదయానికి పాటుపడుతున్న, వంద మందికి సన్మానించడం రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంఘానికి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

### పనుల జాతరను ఉపాధి జాబ్ కార్డ్ దారులు

# సద్వినియోగం చేసుకోవాలి

**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:**కమాన్ పూర్ మండలంలో పనుల జాతరను ఉపాధి హామీ జాబ్ కార్డ్ దారులు సద్వినియోగం చేసుకోవాలి అని ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పనుల జాతర ను నిర్వహించారు. ఇందులో పశువుల పాక గొల్లపల్లి కమాన్ పూర్ రొంపి కుంట జూలపల్లి పెంచికలపేట గ్రామాల్లో పనులను ప్రారంభించారు. అలాగే కోళ్ల ఫారాలను పేరా పల్లి రొంపి కుంట గ్రామాల్లో గడ్డి పెంపకం గుండారం గ్రామంలో నాగారం గ్రామంలో పశువులపాక ప్రారంభించారు. సిద్ది పల్లెలో పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించి కొబ్బరి చెట్ల పెంపకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎంపీడీవో లలిత మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డుదారులకు వివిధ పనులను మంజూరు చేయనుందని పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ఉపాధి హామీ కూలీలు మరియు ఉత్తమ గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయా గ్రామ పంచాయతీల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మాదాసు లావణ్య సీనియర్ అసిస్టెంట్ వంశీ ,తోపాటు సుజాత, సుమలత ,కిష్ట స్వామి, ఎం పి ఓ గ్రామ కార్యదర్శి అల్వాల మారుతి, అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, జంజర్ల అమల, అమీనా భాను, మొల్మూరి తిరుపతి, ప్రవళిక, తోపాటు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏలువాక సతీష్, మల్యాల కుమార్, రవి, పెంచికలపేట రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

### గణేష్ మండపాల వద్ద ఏర్పాట్లు చూడాలి

### మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ ఆగస్టు 22:-** మిర్యాలగూడ పట్టణంలో వీధి, పెంపుడు కుక్కల స్టరిలైజెషన్ నియంత్రణకు, వినాయక చతుర్థి నవరాత్రుల ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ సమావేశ హాలులో జరిగిన సిబ్బంది, వార్డు ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ప్రత్యేక అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఈ మేరకు ఆదేశించారని, అందుకు ఆయా వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో వీధి, పెంపుడు కుక్కలను గుర్తించాలని కోరారు. వీధి, పెంపుడు కుక్కల నియంత్రణకు, వాటికీ వ్యాధి నిరోధకత ఉండే విధంగా స్టేరిలైజషన్ కై స్వతంత్ర సొసైటీ తో ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. పెంపుడు కుక్కల యజమానులను సంప్రదించి వాటికి వ్యాధి నిరోధక ఇంజక్షన్, సంతాన నియంత్రణ ఇంజక్షన్లు ఇవ్వాలని కోరారు. గణేష్ నావరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా కార్యాలయంలో కంట్రోల్ రూం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు ఏమైనా ఇబ్బందులుంటే తెలపాలన్నారు. అన్ని వార్డులతో పాటు గణేష్ మండపాల వద్ద పారిశుద్యం ప్రతి రోజు నిర్వహించాలని కోరారు. మండపాల బురద కాకుండ మొరం పోయాలని ఆదేశించారు. అన్ని వార్డుల్లో వీధి దీపాలు పెట్టాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎఇ నవీన్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఆర్ఐ, వార్డు ఆఫీసర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాన్‌పహాడ్‌లో మోటివేషన్ క్లాసులు




**నేరేడుచర్ల ఆగస్టు22 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ జాన్ పహాడ్ పాఠశాల లో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ వీరవెల్లి శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% క్రమశిక్షణతో కూడిన అభ్యసనమే ఉన్నత స్థానాలకు దోహదపడుతుందని, ప్రతిభను పెంపొందించుకొని విజయాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,గంధం శావయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లింగయ్యతో పాటు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రమ, శ్రీనివాస్, అజారుద్దీన్, రవి, విజయ్ కుమారి,ప్రభాకర్,కానిస్టేబుల్ ఎస్కే అజీముద్దీన్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్‌ను ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు22నవభూమి:**ఎల్లారెడ్డిపేటరాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో గల చెక్ డ్యామ్ కు శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చెక్ డ్యామ్ ను 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారుఇలాంటి చిన్న చిన్న చెక్ డ్యాముల మూలంగా భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులకు ఉపయోగకరమన్నారు ఈ నీటి ద్వారా రైతుల బోర్లలో నీరు పెరుగుతుందని భూమి కూడా కోతకు గురికాకుండా ఆపడం జరుగుతుందన్నారు జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా ఎంతోమంది జీవితాలలో జీవనోపాధిలాగా మారిందన్నారు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రైతుల పొలాలలో భూమిని చదును చేయడం గుట్టలకు కాంటూరు కందకాలను తవ్వడం చెరువుల్లో మట్టిని తీయడం ఎంతో ఉపయోగకరమన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరాబేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి ఎంపీడీవో సత్తయ్య ఏపీఓ కొమురయ్య ఈసీ రాజు. టి ఏ లు నవత నాగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ గంట బుచ్చగౌడ్ మెండ శ్రీనివాస్ బండారు బాల్ రెడ్డి గొల్లపల్లి మల్లేశం నిమ్మ సుధాకర్ రెడ్డి సిరిపురం మహేందర్ నిమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్ శనివారం 23 । ఆగస్టు । 2025


## ప్రతి విద్యార్థి ప్రశ్నించడం అలవర్చుకోవాలి




**మిర్యాలగూడ ఆగష్టు 22:-** ప్రతి విద్యార్థి ప్రశ్నించడం వల్ల అనేక విషయాలను తెలుసుకోవచ్చని ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడ లోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్ర, తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దన్నారు. సామాజికవేత్త డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని రోజువారి ఆహారంలో ఆకుకూరలు గుడ్డు పప్పు లాంటివి తినడం ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదన్నారు.

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, స్వామి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, రేణుక, పేరయ్య పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల జాతర భాగంగా ఉపాధి హామీ కూలీకి సన్మానం



**నేరేడుచర్ల ఆగస్టు22 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో మండలంలో మేడారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ గ్రామ సభలో ఒక వికలాంగుల కూలీకి, బాగా పనిచేసినటువంటి ఎంపీడబ్ల్యు వర్కర్ గ్రామంలో వన మహొత్సవంలో భాగంగా చెట్లు నాటిన రైతులు లేదా కూలీలలో ఒకరికి ఎక్కువ పని దినాలు పనిచేసే గ్రామంలో మంచిగా పని చేసినట్టు ఒక కూలికి పేరబోయిన మహేష్ సన్మానం చేశారు. గ్రామపంచాయతీ వారిగా గ్రామంలో కనీసం ఒక వర్కు ఆరోజు ప్రారంభించవలసి ఉంటుం దని, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నాయకులు పరేపల్లి సత్యనారాయణ,మామిడి వెంకటేశ్వరు, పేరబోయిన మల్లయ్య,మామిడి నరసయ్య,ముక్కంటి, సురేష్,పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**పాపన్నపేట:నవభూమి:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనమహొత్సవంలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వసంత్, నానుసింగ్, నర్సింలు, నాగలక్ష్మీ, తదితరులున్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: డీఎస్పీ ప్రసన్నకుమార్



**పాపన్నపేట:నవభూమి:** మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమం

**సిరిసిల్ల ఆగస్టు 22 నవభూమి బ్యూరో:**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 80 వేల రూపాయలతో నిర్మించిన పశువుల పాకను,మండేపల్లి గ్రామం లో రూ"5 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమం మరియు పద్మనగర్ గ్రామం లోనీ కేజీబీవి పాఠశాల వద్ద 10 లక్షల రూ"లతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు ను ప్రారంభించందం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు స్వరూప తిరుపతి రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ టోనీ, నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, రమేష్,లక్ష్మీరాజం,పెద్దూరి తిరుపతి, సత్యనారాయణ రెడ్డి,ప్రతాపరెడ్డి బండి పరుశురాం,ప్రశాంత్,కిషన్ మహిపాల్,చందు గ్రామాల సెక్రెటరీ లు,అధికారులు పాల్గొన్నారు.



### చిన్నమారు గ్రామంలో

# ఇండ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు

**చిన్నంబావి ఆగస్టు 22 నవభూమి:** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో ఎస్సి కాలనీలోని ఇళ్ల మధ్యలో వర్షపు నీరు మరియు జూరాల నీరు నిలిచి దుర్వాసనతో ప్రజలు అల్లాడుతున్న విషయము తెలుసుకున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, చిన్నమారుర్ గ్రామన్ని సందర్శించారు. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ వర్షపు నీటి నిలువలను దారి మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకు నీరేతిన్నట్టు ఉండటం బాధాకరమైన విషయమని అన్నారు. వర్షపు నీటి నిలువను దారి మళ్లించి ఎలాంటి అంటువ్యాధులు బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, క్లోరిన్ పిచ్చికారి చేయాలని అన్నారు. గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ లేకపోవడం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు గమనించాల్సిన అధికారులు లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గత 40 సంవత్సరాలు పైబడి చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు ఊరు విడిచి కొత్తగా స్థిరపడినా, ఇప్పటిదాకా ప్రభుత్వాలు గానీ, నేతలు గానీ పట్టించుకోకపోవడం రాష్ట్ర బిజెపి కురువ చిన్న మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వ మారిన గెలిచిన వారు ఈ ఊరిని ఒక్కసారి కూడా చూసే ప్రయత్నం చేయలేదు అని ఒకవేళ అలా చేస్తే ఈ కాలనీ ఇలా ఉండే పరిస్థితి ఉండకపోవచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు, ఇండ్ల మధ్యన వర్షపు నీరు, మురికినీరు చేరి దుర్వాసనతో దోమల కాటుకు అనారోగ్య బారిన పడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించని మండల అధికారులు అని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సొంత మండలం అయిన మంత్రి ఒక్కసారైనా చిన్న మారుర్ గ్రామానికి వచ్చి ఎస్సీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను



నిలువ ఉన్న మురికి నీటిని, దుర్వాసన వస్తున్న ప్రజలు జీవిస్తున్న జీవన విధానాన్ని గమనించి సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్సీ కాలనీ లోనికి వర్షపు నీరు మరియు జూరాల నీరు రాకుండా తక్షణమే మరమ్మతులు ఏర్పాటు చేయాలని అధికారులను, నాయకులను ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గారు మంత్రిగా ఉన్నారు. సొంత మండలంలోని చిన్నమారుర్ గ్రామం సందర్శించి ఎస్సీ కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని కోరారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. ఇప్పటికే భూములు ఉన్నవారికి మరియు ఇండ్లు ఉన్న వారికి ఇళ్లు కేటాయించడం అన్యాయం. నిజంగా పేద ప్రజానీకానికే ఇళ్లు లభించేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో గ్రామస్తులు విద్యుత్ సమస్యలపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్తు సరఫరా అస్త వ్యస్తంగా ఉంది. రోడ్ల వెంట విద్యుత్ బల్బులు వెలగడం లేదు. గ్రామపంచాయతీ సెక్రెటరీ లేక పోవడంతో సమస్యలు పరిష్కరించబడడం లేదు. చీకట్లో మేము జీవించడం తప్పదా అని వాపోయారు. చిన్నమారుర్ ఎస్సీ కాలనీ ప్రజలు మంచి రోజులు కోసం ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, వనపర్తి జిల్లా ఓబీసీ కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, ఉగ్ర నరసింహ, హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, డిఎన్ రాము, తగరం కృష్ణయ్య, గ్రామ నాయకులు రామకృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ లు ముందుకు సాగాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టామని,ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత,రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు.అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.జిల్లా వ్యాప్తంగా ఒకే రేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసా లో ఉండి మరణించిన రామగుండం అసోసియేషన్ సభ్యులు కడమంచి దినేష్ కు చెందిన 4,20,000/- రూ.ల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు.





ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,సౌత్ ఇండియా ప్రతినిధి,పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు తుమ్మ చందు,మధు,మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులు అప్పాసు రామన్న,శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారి యం.డి ఇర్ఫాన్,అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు,జిల్లా సలహాదారులు,జిల్లా కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

### పాలకుర్తిలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 22:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా,ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చేశారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలం వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా శుక్రవారం పాల్గొని వివిధ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మైలారం గ్రామం నుండి లవుడ్యా తండా వరకు సుమారు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డును శాసన సభ్యులు ప్రారంభించారు.ఈ రహదారి ప్రారంభంతో గ్రామస్థులకు సులభమైన రవాణా సౌకర్యం కలుగుతుందని,వ్యవసాయ ఉత్పత్తులు సులువుగా మార్కెట్లకు చేరుతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం... ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి పాలకుర్తి మండలం విస్నూరు గ్రామానికి వెళ్లి, 22 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,ఏఎంసీ చైర్మన్ లావుడియా మంజులా భాస్కర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకంతా రావు,అడ్డూరి రవీందర్ రావు,మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు జలగం కుమార్,పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గణేష్





గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్,రాష్ట్ర సేవాదల్ గుగ్గిళ్ల ఆదినారాయణ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్, నారగోని ఎల్లయ్య,సుధాకర్ రెడ్డి,గ్రామస్థులు,మహిళలు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం

**మహాముత్తారం ఆగస్టు22 నవభూమి:** మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బచ్చల ఎర్రయ్య ఆర్థిక స్తోమత లేక తనకు వచ్చిన వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల కాటారం (బాలురు) భూపాలపల్లి జిల్లా బోధనేతర (నాన్ టీచింగ్) ఉద్యోగులు, నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగి బచ్చల సారక్క(స్వరూప) భర్త బచ్చల ఎర్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయలు అందజేశారు. అందజేసిన వారిలో టీజీ ట్రైట యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జక్కు వీరన్న, గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బీసుల శ్రీనివాస్, అల్లం మల్లయ్య, బీ బాపూజీ, పెండ్యాల సత్యనారాయణ ఉన్నారు.



## టెక్స్ టైల్ పార్కులో 4వ రోజు కొనసాగుతున్న కార్మికుల సమ్మె




**సిరిసిల్ల ఆగస్టు 22 నవభూమి బ్యూరో:**కార్మికుల కూలీ పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పార్క్ ఏడి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి ఏడి గారికి సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలను ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని గత 20 సంవత్సరాల క్రితం అతి తక్కువ ధరలకు ప్లాట్లను కొనుగోలు చేసి ఇప్పటివరకు పరిశ్రమలు ఏర్పాటు చేయని , పరిశ్రమలను ప్రారంభించి మూసివేసిన వారి ప్లాట్లను ప్రభుత్వం రద్దు చేసి పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించేవారికి కేటాయించాలి సమ్మెలో భాగంగా టెక్స్ టైల్ పార్క్ గేటు వద్ద వంట వర్క్ కార్యక్రమం చేపట్టనున్న కార్మికులు టెక్స్టైల్ పార్క్ లోని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ పిలుపు ఇట్టి కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , శ్రీకాంత్ , వేణు , సంపత్ , ఆంజనేయులు , కనకయ్య , వరప్రసాద్ , శ్రీనివాస్ , రాజు , శ్రీకాంత్ , కిషన్ , రమేష్ , నరేష్ , శ్రీధర్ , వెంకటేశం , అంబదాస్ , నర్సయ్య , రవీందర్ , సత్యనారాయణ , భాస్కర్ , ప్రశాంత్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

### తెలిపిన కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**సిరిసిల్ల ఆగస్టు 22 నవభూమి బ్యూరో:**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హాజరైన పెద్దలకు నాయకులకు మండలాధ్యక్షులకు ఇన్చార్జులకు కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు ఫెరోజ్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి,ఏ ఎం సి చేర్మెన్ కచ్చ కాయల ఎల్లయ్య, డైరెక్టర్ లు,మరియు మానుక సత్యం, కచ్చ కాయల బాలరాజు, బొడ్డు రమేష్, పెంటల శ్రీనివాస్, నాలుక సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీకి ఆహ్వానం

### 30న వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభం




**వీపనగండ్ల ఆగస్టు 23 నవ భూమి:** ఈనెల 30న వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ను ప్రారంభిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని, అంబత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీకి, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న ఆహ్వానం పత్రికను అందజేశారు. నారాయణపేట జిల్లా బిజ్వారం గ్రామంలోని అంబత్రేయ క్షేత్రంలోని ఈ యొక్క కార్యక్రమానికి స్వామీజీ హాజరవుతానని మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ,,, అంతరించిపోతున్న కలలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న యూట్యూబ్ వీడియోస్, వివిధ రకాల పాటలు, వనపర్తి జిల్లా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల వారికి అందుబాటులో, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ను వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## చలో నేడు హైదరాబాద్ ఉపాధ్యాయుల ధర్నాను జయప్రదం చేయండి

### ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ: టీఎస్ యుటిఎఫ్!!

**వీపనగండ్ల ఆగస్టు 23 నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా నేడు చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, పిఆర్సిని, ఐదు డీఎలను వెంటనే విడుదల చేయాలని, సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కుబేర్ లో సమస్యలుగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల బకాయిలను విడుదల చేయాలని కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జరగనున్న ఈ మహా ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేష్,కే .జ్యోతి ,హామీద్,శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడు,జి. మురళి,అరుణ,ఎ.వెంకటేశ్వర్లు, సూరయ్య ,తోపాటు మల్లికార్జున్ ,డి రాముడు,మద్దిలేటి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ శనివారం 23 ఆగస్టు 2025

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోవిద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**సిరిసిల్ల ఆగస్టు 22 నవభూమి బ్యూరో:** స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,సిరిసిల్ల యందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విమెన్స్ వింగ్ (ఐ ఏం ఏ ఉమెన్స్ డాక్టర్స్ వింగ్) వెల్ఫేర్ సొసైటీ, సిరిసిల్ల ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఐఏం ఏ ఉమెన్స్ డాక్టర్స్ వింగ్ రాజన్నసిరిసిల్ల జిల్లా చైర్ పర్సన్,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లీలా శిరీషా వారి హాస్పిటల్ సిబ్బంది చేత విద్యార్థినులకు ఉచితంగా రక్త పరీక్షలు చేయించడం జరిగింది. తర్వాత జరిగిన సమావేశంలో రక్త హీనత గురించి,వివిధ రకాల హార్మోన్ల అసమతుల్యతల గురించి,ఇన్ఫెక్షన్స్ గురించి, సమస్యలు మహిళలకు సంబంధించిన ఇతర అనేక రకాల అనారోగ్య సమస్యల గురించి మరియు వాటిని నివారించే పద్ధతుల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థినులకు ఉచితంగా వైద్య సహాయం అందిస్తానని తెలియచేశారు. రిటైర్డ్ డిగ్రీ కళాశాల లెక్చరర్ మరియు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ శుక్లా మాట్లాడుతూ విద్యార్థినిలు అందుబాటులో ఉన్న మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే జ్ఞాపక శక్తి ,ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు మరియు రసాయన శాస్త్రం సబ్జెక్ట్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి మదుపు నవీన్ రెడ్డి,కళాశాల లెక్చరర్స్ మురళీ,సీతారాము,సునీత, ప్రవీణ్ కుమార్,జబీఉల్లా,సునీత,గంగరాజు, షాహీద, కృష్ణవేణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టీఎల్ఎం మేలలో సంపత్రావుపల్లి స్కూల్ జిల్లా స్థాయికి ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన ప్రధాన ఉపాధ్యాయులు చిన్నయ్య




**వీపనగండ్ల ఆగస్టు 23 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో మండల స్థాయి టీఎల్ఎమే ల నిర్వహణలో సంపత్ రావు పల్లి పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిన్నయ్య మాట్లాడుతూ,,, మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్ఎం మేల మా పాఠశాల జిల్లా స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు బృందం ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు బెయిల్ మంజూరు



**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ కు హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు అయ్యింది. ప్రేమ వివాహం విషయంలో నాగేపల్లికి చెందిన జంటను గతనెల పెద్దపల్లి తీసుకెళ్లడానికి పోలీసులు రాగా ఇప్పటికే రెండు సార్లు తీసుకెళ్లారు, పెళ్ళైన జంటను విడదీస్తే అమ్మాయి మూడోసారి వచ్చింది ఇంకెన్ని సార్లు తీసుకెళతారు అని గ్రామస్తులు పోలీసులను నిలదీశారు. దాంతో వారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు తాజామాజీ సర్పంచ్ కొండవెన ఓదెలు, బీఆరేస్ గ్రామశాఖ అధ్యక్షుడు గద్దల శంకర్ లపై అక్రమంగా కేసు నమోదు చేశారు. కానీఒక్క పూదరి సత్యనారాయణ గౌడ్ ను మాత్రమే అదుపులోకి తీసుకుని హైడ్రామా సృష్టించగా గోదావరిఖని మెజిస్ట్రేట్ అదేరోజు బెయిల్ మంజూరు చేశారు. దాంతో జిల్లా కోర్టులో పోలీసులు బెయిల్ రద్దు కోసం పిటిషన్ వేయగా వారికి అనుకూలంగా తీర్పు రావడంతో సత్యనారాయణ గౌడ్ హైకోర్టుకు వెళ్ళగా హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. రాజకీయ కారణాలతో పలు మలుపులు తిరిగిన కేసుకు చివరకు హైకోర్టు లో పరిష్కారం దొరికింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జానపద దినోత్సవం సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ




**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** జానపద దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్, సింగిడి సిత్రాలు యూట్యూబ్ ఛానెల్ వ్యవస్థాపకులు డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో బేగంపేటకు చెందిన నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, ఆచారాలు, పాటలు, నృత్యాలు కలిసిన ఒక అద్భుతమైన సంపద జానపదం. ఇది గ్రామీణుల జీవన శైలిని ప్రతిబింబిస్తూ, తరతరాలకు అందిన ఒక వారసత్వం అలాగే జానపద గీతాలు, కథలు, వేషాలు, నృత్యాలు మనకు కేవలం వినోదం మాత్రమే కాకుండా, జీవన విలువలు, ఐకమత్యం, కష్టపడి పనిచేయడం, సహకారం వంటి మంచి గుణాలను నేర్పిస్తాయి. ఇలాంటి సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ, వాటిని మన తరువాతి తరాలకు అందించడం మన బాధ్యత. ఆధునిక యుగంలో కూడా మన మూలాలు మరువకుండా, జానపద కళలను యూట్యూబ్ ద్వారా తమలో ఉన్న ప్రతిభ ను ప్రపంచానికి పరిచయం చేస్తూ,జీవనోపాధి గా మార్చుకుంటూ జానపద కళలను కాపాడుకోవాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, ఎల్ సి ఎఫ్ కో ఆర్డినేటర్ మొలుమూరి శ్రీనివాస్,డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్యం, సభ్యులు అసం తిరుపతి, శ్రీనివాస్ చారి,తీగల శ్రీధర్,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన యువనాయకులు లక్కీరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**మహాముత్తారం ఆగస్టు22 నవభూమి:** మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన హట్కర్ తిత్రిబాయి, పరిష దుర్గమ్మ, పెరుమాండ్ల సమ్మయ్య కుటుంబాలను మహాముత్తారం మండల బీఆర్ఎస్ యువ నాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి,పార్టీ కన్వీనర్ మార్క రామ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజి, మండల యువ నాయకులు పంగ సంపత్, నర్సింగాపూర్ యూత్ అధ్యక్షులు ఉమ్మల్ల రత్నాకర్,మాజీ హనుమాన్ దేవాలయ చెర్మన్ గంట దేవేందర్ రెడ్డి, తైనేని సారయ్య, ఎండి ఫెరోజ్ ,రాగం బాపు,గోపిరెడ్డి బాపు, జక్కుల చెంద్రు, మంచినీళ్ల సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ 163లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(22):**ఎన్ హెచ్ 163లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీని మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేయడంజరిగిందనీవరంగల్ ఎంపి,డా.కడియం.కావ్యతెలిపారు కేంద్రరహదారి రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలోశుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందనీ,ఈసందర్భంగా యాదాద్రి వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్%-%భూపాలపట్నం రోడ్ పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు వరంగల్ ఎంపి తెలిపారు.నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించి నప్పటికీ కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు. నిడిగొండ రఘునాథపల్లి చాగల్ స్టేషన్ ఘనపూర్ చిన్నపెండ్యాల్ కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా కూడా జనగామ నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేక పోవడం పెద్దసమస్యగామారిందని వరంగల్ ఎంపి చెప్పారు.దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని ,ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ తెలిపారు.నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.వరంగల్ఎంపీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్గడ్కరీ ఈవిషయాన్ని పరిశీలిస్తానని అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా. కావ్య తెలిపారు.

# కాటారంలో ' పనుల జాతర 'పనులు ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల,ఎంపిడిఓ అడ్డూరి బాబు
- పలు పాఠశాలల్లో ఇంకుడు గుంతలకు శంకుస్థాపన





**కాటారం,ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ లో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ' పనుల జాతర ' కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల లో,కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల లో,మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల లో ఇంకుడు గుంతల కొరకు భూమి పూజ చేసి, ముగ్గు పోసి శంకుస్థాపనలు చేశారు.అలాగే కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో గల వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులు సన్మానించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల మాట్లాడుతూ సామూహికంగా నిర్వహించే ఈ కార్యక్రమం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తులను గౌరవించేందుకు ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో గ్రామ అభివృద్ధి కొరకు పాటు పడుతున్న ఉద్యోగులను గుర్తించి వారిని గౌరవించడం జరుగుతుందని తెలిపారు.కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు మాట్లాడుతూ ఈ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కీలక మైన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ,అంగన్వాడి భవనాలు,అలాగే స్వచ్ఛ భారత మిషన్ ద్వారా నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు,కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపాడు.ఇందులో ప్రధానంగా ఇంకుడు గుంతలు,పశువుల కొట్టాలు,కోళ్ళు,గొర్రెల షెడ్లు, వాన పాములతో ఎరువుల తయారీ కేంద్రాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపాడు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య,కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, పంచాయతీ రాజ్ డీఈ సాయిలు,కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్,అంగన్వాడి సిబ్బంది,వైద్య సిబ్బంది,పారిశుధ్య కార్మికులు, మహిళా సంఘాల ప్రతినిధులు,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(22)** పనుల జాతరను లబ్దిదారులు సద్వినియోగ పరచు కోగలరని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం రఘునాథ పల్లి గ్రామపంచాయతీలోఏర్పాటు చేసిన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ చైర్మన్.రాంబాబుతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని పనుల జాతర-2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈగ్రామసభలో ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్‌ల కు దరఖాస్తులను అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు (నరేగ) ఎంపిసి పనుల జాతరలో అర్హులైనవారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.జాబ్ కార్డు లేని వారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే అర్హులైన లబ్ధిదారులు పశువుల కొట్టాలు,మేకలషెడ్లు,,చెక్డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈపనుల జాతర కార్యక్రమంలో మంజూరి పొంద వచ్చునన్నారు.ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళాశక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్ట వచ్చునన్నారు.వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని మంజూరు చేస్తామన్నారు.అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసిఎక్కువవేతనాలుపొందిన ఉపాధిహామీకూలీలు కార్మికులను అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిసిఓ కొండ.రాములు,మండల ప్రత్యేక అధికారి కోదండరాం ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపిఎం.ఎల్లస్వామి ఏపీఓ.బిశ్రీనివాస్,ప్రజాప్రతినిధులు స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశాలు, సామాజిక సహాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన వరం 'మైపాడు బీచ్'

- మైపాడును కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు నాయుడు సంకల్పం
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు,ఆగస్టు 22,(నవభూమి)::** మైపాడు బీచ్ ను ఒక సమగ్ర ప్రణాళికతో కేరళ తరహా టూరిజం సెంటర్ గా అభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారుజిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి మైపాడులో నిర్వహించిన బీచ్ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.మైపాడు బీచ్ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణపై జిల్లా కలక్టర్ మరియు టూరిజం అధికారులతో ఆమె చరించారు.అనంతరం బీచ్ సమీపంలో నిర్మిస్తున్న బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి ద్వారబందర ప్రతిష్ట కార్యక్రమమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మైపాడు బీచ్ సమీపంలో వున్న ఉప్పు కాలువలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పి4 కార్యక్రమం ద్వారా సిల్ట్ క్లియరెన్స్ కు ముందుకు వచ్చిన స్థానికులను అభినందించారు. ఈ సిల్ట్ క్లియరెన్స్ చేయడం ద్వారా మత్స్యకారుల బోట్లు నేరుగా సముద్రంలో వెళ్లేందుకు రూట్ క్లియర్ అవుతుందన్నారు. దాదాపు 6 కిలోమీటర్లు వున్న ఉప్పు కాలవలో కేరళ తరహా బోట్ రైడింగ్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. వీకెండ్స్ లో కుటుంబ సమేతంగా సరదాగా గడపాలంటే నెల్లూరు జిల్లాలో వున్న ఏకైక పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్.ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పర్యాటకులు నెల్లూరు నుంచి మైపాడు బీచ్ చేరుకోవడానికి రోడ్డు మార్గం ప్రధాన అవరోధంగా ఉండేదని గత ప్రభుత్వ హయాం లో కేవలం శిలా ఫలకానికే పరిమితం అయి వున్న మైపాడు నెల్లూరు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక కదలిక వచ్చిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. మైపాడులో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే హెూటల్స్, రిసార్ట్‌లు, హెూమ్ స్టేలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. టూరిస్టుల భద్రత కోసం బీచ్ లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మైపాడు బీచ్ తో పాటు ఇందుకూరు పేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ఇందుకూరు పేట మండల వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించే విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని గత ప్రభుత్వం కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలనీ నిర్ణయం తీసుకుంటే తాను ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవిని ఒప్పించి ఇందుకూరు పేటలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని యధాస్థితిగా కొనసాగించేలా చేశానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇందుకూరుపేట తహసీల్దారు గోపికృష్ణ, ఎంపిడిఓ నాగేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి. పి ఎల్ రావు నరసింహులు,టూరిజం, ఆర్ అండ్ బి అధికారులు పంచాయతీరాజ్ అధికారులు టిడిపి కార్యకర్తలు మరియు మైపాడు గ్రామ కాపులు, పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి మాజీ సర్పంచ్ రూ. 5116ల విరాళం







**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5116 లు విరాళం అందించారు. దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. పూజారి సముద్రాల శ్రీనివాస చార్యులు,సముద్రాల ఆదిత్య శ్రీరామ చార్యులు, పిట్టల శ్రీధరా చార్యులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సంఘం నాయకులు అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, అల్వాల వెంకన్న, ఎండీ. గఫూర్, బత్తిని హరీష్, అలువాలా సందీప్, బనుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల విద్యుత్ సమస్యలు తీర్చడానికి పొలంబాట




**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** రైతుల విద్యుత్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ గంగాధర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఉన్నచో విద్యుత్ అధికారులకు తెలియజేయాలని అలాగే ప్రతి ఒక్క రైతు తమ పంట పొలాల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని అన్నారు. అలాగే స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలను బిగించుకోవాలని ఇనుప డబ్బాలు ఉన్నచో విద్యుత్ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏదైనా సమస్య ఉన్నచో నేరుగా విద్యుత్ సిబ్బంది కి తెలియచేయాలని తనకు తానుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను ముట్టి ఏదైనా ప్రమాదాలకు గురి కాకూడదని అన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం అని అందుకుగాను ప్రతి రైతు తమకు సహకరించాలని అన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా అధికారి వడ్లకొండా గంగాధర్, డిఈ టెక్నికల్ బాలయ్య, మంథని డిఈ వెంగళం ప్రభాకర్, కమాన్ పూర్ సెక్షన్ ఏఈ ఎన్ అశోక్ మరియు వారి సిబ్బంది అలాగే రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

**కాటారం,ఆగస్టు 22 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకుల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీజేపీ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నాడు. శుక్రవారం రోజున మార్వాడీ గో బ్యాక్ ను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటరీయట్ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగిందని,అందులో భాగంగ కాటారం బిజెపి నాయకులను శుక్రవారం రోజున ఉదయం 6.00 గంటల ప్రాంతంలో కాటారం పోలీసులు ఇంటి కొచ్చి ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అని పేర్కొన్నాడు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,బీజేపీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 'గో బ్యాక్ మార్వాడి' అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని ఇందులో హిందువు లెవరు బాధితులు కావద్దని తెలిపారు.అదేవిధంగా ఈ దేశం మన అందరిదీ అని ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా కులాలు,మతాలకతీతంగా ఉద్యోగాలు కానీ వ్యాపారాలు గాని చేసుకోవచ్చని,ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అని తెలిపారు.దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని,అలాగే రాష్ట్రంలో పోలీసు రాజ్యాం నడుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయ పెట్టాలని చూస్తుందని,ఇది ఎన్నాళ్లో కొన సాగదని ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని పేర్కొన్నాడు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్
శనివారం
23 । ఆగస్టు । 2025

# మండల స్థాయి టీఎల్ఎం మేళాతో విద్యార్థులు సులువుగా నేర్చుకునే అవకాశం ఉంది:తహసిల్దార్, ఎంపీడీవో



**వీపనగండ్ల ఆగస్టు 22 నవభూమి:**వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల మండల స్థాయి టీఎల్ఎం బోధనోపకరణలు మేళ నిర్వహించడం జరిగింది. వివిధ పరికరాలతో మండల పరిధిలోని 17 పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసి బోధనోపకరణములను ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసిల్దార్ వరలక్ష్మి,ఎంపీడీవో జి.శ్రీనివాసులు, ఎంఈఓ కె.నరసింహ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్,ఎంపీడీవో మాట్లాడుతూ,,, పాఠశాలలో విద్యార్థులకు సులభరీతిగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణములు తయారు చేసి బోధించాలని సూచించారు.

అదేవిధంగా ఎంఈఓ మాట్లాడుతూ,,, మండల స్థాయిలో ఈ విధంగా టీఎల్ఎం మేళ నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు బోధనోపకరణములు తయారు చేయడంలో మెలకువలు నేర్చుకొనే మరింత చక్కగా బోధనోపకరణములు తయారు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్లిష్ట ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్,శ్రీనివాసులు,సిఆర్పి వెంకటేష్,మురళి,నాగరాజు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభిరుద్ది పనులలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవాలి







**రామగిరి, ఆగస్టు 22 నవభూమి న్యూస్:** రామగిరి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలలో భాగంగా పశువుల షెడ్లు, గొర్రెల షెడ్లు నిర్మాణం, పళ్ళ తోటల పెంపకం, పొలం గట్లపై మొక్కల నాటకం, కమ్యూనిటీ మరియు వ్యక్తిగత సోక్ పిట్స్ నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పూర్తి చేసిన వెజ్ సీకర్స్, వికలాంగులను ఎంపీడీవో బద్రి శైలజ రాణి సన్మానించడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో జలవనరుల సంరక్షణ లో భాగంగా ఏర్పాటు చేసిన ఫారం పాండ్స్, చెక్ డమ్స్, సోక్ పిట్స్ ద్వారా లబ్ధి పొందుతున్న రైతులు, స్వచ్ఛందంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న రైతులను కూడా ఈ సందర్భంగా గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపిఒ ఉమేష్, ఈసీ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు ఎం.డి. షరీఫ్, కవిత, టిఎ అఖిల, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఒఎల్, ఎస్ హెచ్ జి మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, లబ్ధిదారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాలకు సాగు నీరు విడుదల



**జనగామ నవభూమి ప్రతినిధి:** బొమ్మకుర్ రిజర్వాయర్ నుండి మండలంలో ఉన్న గ్రామాలకు అధికారులతో కలిసి సాగు నీరును విడుదల చేయడం జరిగిందనీ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు కెనాల్ కాల్వల ద్వారావచ్చేనీరుప్రతిగ్రామరైతులు క్రమక్రమంగానీటినివాడుకోవాలని నీరును వృధా చేయకుండా చూడాలని రైతులను కోరినారు.ఈకార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ కమలాకర్ మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఏఎంసీడైరెక్టర్ బనోత్. బన్సి నాయక్ ,మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, ఓబుల్ కేశ్వపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్నాయకులు పిడుగు.రమేష్ నికిల్,జయరాం రమేష్ ,శ్రీను నాయకులు బియ్య బీరయ్య, వాటర్ మాన్ కొమురెల్లి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన వెస్ట్ జోన్ డీసీపి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 22:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ వార్షిక తనిఖీల్లో భాగంగా, శుక్రవారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, పోలీస్ సిబ్బందితో కిట్ ఇన్స్పెక్షన్, పరేడ్, లాఠీ డ్రిల్ చేయించారు.

అనంతరం..పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంత, లాన్ గ్రాస్ గార్డెన్ డిసిపి గారు ప్రారంభించి, పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం చూసి, వర్షాలు పడ్డప్పుడు భవిష్యత్ తరాలకు నీరును అందించడం కోసం ఇంకుడు గుంతను ఏర్పాటు చేసినందుకు, లాన్ గ్రాస్ గార్డెన్ ఏర్పాటు చేయించినందుకు, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డిని, ఎస్సై పవన్ కుమార్ ను పోలీస్ సిబ్బంది ని డిసిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో వెస్ట్ జోన్ డిసిపి మాట్లాడుతూ...పాలకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని,పోలీస్ స్టేషన్ రికార్డ్స్ అన్నీ పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయని,సంతృప్తి వ్యక్తపరిచి సిబ్బంది అందరూ కూడా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని,అదేవిధంగా రాబోయే గణేష్ నవరాత్రోత్సవాలను ఎటువంటి గొడవలు జరగకుండా పాలకుర్తి మండలంలో నిర్వహించేందుకు ముందస్తు సమాచారం సేకరించి ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి,ఎస్ఐ పవన్ కుమార్కు వెస్ట్ జోన్ డిసిపి సూచించారు.ఈకార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తులసీ కుమారి ఎమ్మెల్యే వేగేశన శుభాకాంక్షలు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గం పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం చైర్మెన్ గా నియమితులైన గుంటూరు జిల్లా జనసేనా పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శు భాకాంక్షలు తెలిపారు.తూర్పు సత్రం చైర్మెన్ గా నియమితులైన సందర్భంగా గుంటుపల్లి తులసీ కుమారి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతాజీ ప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కర్లపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ , జనసైనికులు,కారుమూరి అంజనేష్,సాయి,సుజిత్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**అమలాపురం. ఆగస్టు22.( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం గడియార స్తంభం సెంటర్లో చిరు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరంజీవి జన్మదిన . వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పాల్గొని ముందుగా అభిమానులు నాయకులు నడుమ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించి అనంతరం ఆయన మాట్లాడుతూ సిరంజీవి సిని నటనలోనే కాక ప్రజల గుండెల్లో నిలిచిన చిరస్థాయి మహోన్నత వ్యక్తి ఆయన ఎన్నో పలు సేవా కార్యక్రమాలు చేసి శిరస్థాయిగా ప్రజలు గుండెల్లో నిలిచిన వ్యక్తి చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు ఎక్కడ చూసినా ఆయనకు అభిమానులే ఎక్కువ ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని యువత నడవాలని ఆయన అన్నారు అలాగే రాజోలులో రాజోలు ఎమ్మెల్యే దేవప్రసాద్ పి గన్నవరంలో ముక్తేశ్వరంలో పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా చిరంజీవి వేడుకలు నిర్వహించారు అనంతరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు వృద్ధులకు రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిరంజీవి సేవాసమితి యువత అభిమానులు సీనియర్ కాపు నాయకులు కల్వ కోలను తాతాజీ నా మన రాంబాబు. నగరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెనుమాల లక్ష్మి. నల్ల శ్రీధర్ ఇసుకపట్ల రఘుబాబు దేశించేటి లక్ష్మీనారాయణ ఆకేటి పెద్ద ఆకుల బుజ్జి సిక్కం సుధా సిక్కం సూర్య మోహన్ . అరిగెల నానాజీ సందీప్. నల్ల వెంకటేశ్వరరావు ఎం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మేరారేషం మేరా అభిమాన్ పట్టు రైతులు అవగాహన కార్యక్రమం

**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ ఆగస్టు 22 :**పెద్దపంజాణి మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో సెంట్రల్ సిల్క్ బోర్డ్ వారు మేరా రేషం మేరే అభిమాన్ నా పట్టు నా అభిమానం కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్రం నందు పట్టు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డ్ శాస్త్రవేత్త భరత్ కుమార్ నీలబోయిన మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకంపై రైతులకు సాంకేతిక సలహాలు సూచనలు అందించారు పట్టుపురుగులు రోగాల భారీ నుండి కాపాడుకోవడానికి తీసుకోవలసిన పద్ధతులను వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి ఎం సరోజ పాల్గొని రైతులను సిరికల్చర్ దిశగా ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో పట్టుపురుగుల రైతులు పాల్గొనారు





## యూరియా జీవన ఎరువు వినియోగంపై శిక్షణ కార్యక్రమం



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 22:**పెద్దపంజాణి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతులకు వివిధ పంటలపై యూరియా వినియోగం మరియు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడకాన్ని రైతులకు అలవాటు చేసుకోవాలని అపరిమిత యూ యూరియాను వాడకం వలన క్షార చెడు భూములుగా మారుతాయి అని వివరించడం జరిగింది అలాగే యూరియా ప్రత్యామ్నాయంగా నానా యూరియా నానో డిఎపి జీవన ఎరువులు వాడకం వలన సమర్థవంతంగా బుసారాన్ని పెంపొందించవచ్చని చిత్తూరు జిల్లా వనరుల కేంద్ర అధికారి వి లక్ష్మీ ప్రసన్న వివరించారు వివిధ పంటలలో జీవ సంబంధిత కీటక శాసిమూలు జీవ సంబంధిత తెగుళ్ల నివారణ మందులను వాటి వాడకాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత అలాగే ఏఈఓ రెడ్డమ్మ విలేజ్ అసిస్టెంట్ రమణ రైతులు పాల్గొన్నారు

## ద్వారకా తిరుమలరావుకు పుష్పగుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ తుషార డూడి



**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమల రావు శుక్రవారం బాపట్ల పట్టణానికి విచ్చేయగా స్థానిక ఆర్టీసీ డిపో వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఘనంగా అవధూత వారణాసి రాములమ్మ 85 ఆరాధన మహోత్సవాలు



**కాశినాయన ఆగస్టు 22 (నవభూమి):** కాశి నాయన మండలం సావిశెట్టి పల్లి గ్రామంలో అవధూత వారణాసి రాములమ్మ 85 వ ఆరాధన మహోత్సవాలను శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు విశ్వనాథరావు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**బాపట్ల - నవభూమి :** బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయ రంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది మరియు ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖలో సీఆర్టి నియమానికి ధరఖాస్తులు

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(22)** జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సి.ఆర్.టి (కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్)ఎస్జీటీ,పిఈటీ, స్కూల్ అసిస్టెంట్ మ్యాట్స్ లకు పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండజిల్లాగిరిజనసంక్షేమ శాఖఅధికారిణిప్రేమకళతెలిపారు.స్కూల్అసిస్టెంట్ మ్యాథ్స్ ఖాళీలు(1) పీఈటి (1)ఎస్.జి. టి. (2),మొత్తంగా నాలుగు ఖాళీలు ఉన్నాయన్నారు.స్థానిక గిరిజన అభ్యర్థులకుప్రాధాన్యతఇవ్వబడు తుందని,బాలికలపాఠశాలల్లో మహిళ అభ్యర్థులను మాత్రమే నియమించడం జరుగుతుంని ఆన్నారు.1వతరగతి నుండి 7వ తరగతివరకు(వరుసగా నాలుగు సంవత్సరములు) జనగామ జిల్లాలో చదివిన అభ్యర్థులు ఆజిల్లా స్థానికులుగానే పరిగణించ బడతారన్నారు.ఎస్జిటీ కొరకు ఇంటర్మీడియేట్, డిఈడి టెట్ పేపర్1 తప్పనిసరిగా పాస్ అయి ఉండవలెనన్నారు,స్కూల్ అసిస్టెంట్ మ్యాట్స్ బీఎస్సి, బీఈడితో టెట్ పాస్ అయి ఉండాలన్నారు., ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కొరకు యూ జి డిపిఈడి/బిపిఈడి ట్రైనింగ్ పాస్ అయిఉండాలన్నారు.జనగామ జిల్లా స్థానిక అభ్యర్థులను వ్రాత పరీక్ష, డెమో పరీక్ష ద్వార ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గతంలో దిగువ పేర్కొన్న విషయంలో సిఆర్టిలుగాపనిచేసిన అభ్యర్థులకు దరఖాస్తులను చేసు కోవడంలో ప్రోత్సాహం ఇవ్వబడు తుందన్నారు.ఈనెల 21 నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని దరఖాస్తుల స్వీకరణకు చివరితేది ఈనెల30 సాయంత్రం5.00 గం.ల వరకు ఉంటుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సరైన ధ్రువ పత్రాలతో పూర్తి చేసిన ధరఖాస్తులను హనుమకొండలోని అంబేద్కర్ భవనంఎదురుగా,అశోక కాలనీలో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి,ఆగస్టు 22,నవభూమిన్యూస్:**-రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రాములమ్మఅనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తుడుం శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్నఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, సాయిలు,రమేష్, పరశు రాములు, గోవర్ధన్, రామస్వామి, శ్రీరాములు, రమేష్, శేఖర్, విష్ణు, ఆంజనేయులు, నరేష్, ప్రశాంత్, శ్రీశైలం, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ











**కల్వకుర్తి,ఆగస్టు 22,నవభూమిన్యూస్:**-ఆమనగల్ మండలం,మేడిగడ్డ తండాలో విజయవంతంగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన అనంతరం.ప్రజల ఆరోగ్యం,మారుతున్న జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొనిఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిసమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ మేడిగడ్డ గ్రామస్తులకుఐక్యత ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నైపుణ్య కార్యక్రమలు మరిన్ని నిర్వహించాలి

**అనంతపురం, ఆగస్టు 22 నవభూమి:** జిల్లాలో నైపుణ్య కార్యక్రమలు మరిన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో నిర్వహించిన నైపుణ్య కార్యక్రమంలో అనంతపురం జిల్లా అన్ని జిల్లాల కంటే మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రథమ స్థానం పొంది బహుమతి గెలుచుకోవడంతో నైపుణ్యం బహుమతులను జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డికి, తదితరులకు అందజేసి జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించి మరింత మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. అనంతపురం జిల్లా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ స్థానం పొంది బహుమతి గెలుచుకోవడం సంతోషకరమన్నారు



